## కొండాపురం గనిలో రక్షణ వారోత్సవాలు



రక్షణ వారోత్సవాల్లో పాల్గొన్న ఏరియా జీఎం, అధికారులు

మణుగూరు టౌన్, నవంబర్ 2: సింగరేణి సంస్థ 54వ రక్షణ వారోత్సవాలను మణుగూరు ఏరియాలోని కొండాపురం భూగర్భ గని గురువారం రక్షణ విభాగం ఆధ్వర్యంలో సేఫ్టీ అధికారి జేవీ రమణ నిర్వహించారు. సింగరేణి కార్మికలు ప్రదర్శించిన 'కొత్త మలుపు' నాటిక అందరినీ ఆకట్టుకుంది. ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. పని ప్రదేశాల్లో ప్రతి ఒక్కరూ రక్షణ సూత్రాలు పాటించాలన్నారు. సందేశాత్మక నాటికను ప్రదర్శించిన కార్మిక కళాకారులను అభినందించారు. రక్షణ తనిఖీ బృందం సభ్యులు బత్తుల శ్రీనివాస్, ఎం.రామకృష్ణ, బి.కృష్ణప్రసాద్, కె.అమర్‌నాథ్ రెడ్డి, అబ్దుల్ నబీ, అధికారులు డి.లలిత్‌కుమార్, వీసం కృష్ణయ్య, వీరభద్రం, నర్సిరెడ్డి, వెంకటేశ్వర్లు, మధుబాబు, సర్వర్ నబీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న 'గౌతమి' సభ్యులు

అశ్వాపురం, నవంబర్ 2: మండలంలోని ఆనందపురం గ్రామానికి చెందిన ప్రసన్నరావు(45) నిరుపేద. గత నెలలో గుండె ఆపరేషన్ చేయించుకున్నాడు. ఒకవైపు పేదరికం, మరోవైపు అనారోగ్యం, ఇంకోవైపు ఆస్పత్రి–మందుల ఖర్చు భారం. ఇలా మానసికంగా కుంగిపోతున్న ప్రసన్నరావుకు గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు కె.సోమయ్య, నారాయణరాజు ధైర్యాన్నిచ్చారు. వారు గురువారం ఆయన ఇంటికి వెళ్లి , వైద్య ఖర్చులకు రూ.15వేలు అందించారు.

## చెక్‌పోస్ట్ సందర్శించిన రిటర్నింగ్ ఆఫీసర్



చెక్‌పోస్ట్ సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్

పినపాక, నవంబర్ 2: మండలంలోని ఏడూళ్ళబయ్యారం అడ్డరోడ్‌లో ఎన్నికల సందర్భంగా ఏర్పాటైన పోలీస్ చెక్‌పోస్టును జిల్లా ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ గురువారం సందర్శించారు. వాహనాల తనిఖీ ప్రక్రియ, తనిఖీల్లో పట్టుబడ్డ నగదు తదితర వివరాలను సిబ్బంది నుంచి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు, మణుగూరు డీఎస్పీ రాఘవేందర్‌రావు, ఈబయ్యారం సీఐ సీహెచ్ శివప్రసాద్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల నివాళి

బూర్గంపహాడ్, నవంబర్ 2: బూర్గంపహాడ్‌కు చెందిన కేసుపాక ప్రసాద్ గురువారం మృతిచెందారు. మృతదేహాన్ని బీఆర్ఎస్ నాయకురాలు, జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత గురువారం సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబీకులకు సంతాపం, సానుభూతి తెలిపారు. అంత్యక్రియలకు రూ.5వేలు ఇచ్చారు. సోంపల్లిలో పండగ భాగ్యమ్మ మృతిచెందింది. మృతదేహాన్ని సందర్శించారు. అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఇచ్చారు. సర్పంచ్ సిరిపురం స్వప్న, నాయకులు గోనెల నాని, తోకల సతీష్, గంగరాజు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, తోకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పినపాక: ఈబయ్యారంలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో రేగా కాంతారావు



మణుగూరు టౌన్: ఓబీ కంపెనీలో ప్రచారం చేస్తున్న నాయకులు

# బీఆర్ఎస్ గెలుపు.. అభివృద్ధికి మలుపు

### అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు

పినపాక, నవంబర్ 2: బీఆర్ఎస్ గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి మరో మలుపు తిరుగుతుందని ఆ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మండలంలోని ఈ బయ్యారం, అడ్డ రోడ్ గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ, కారు గుర్తుకు ఓట్లు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు, మూడోసారి కూడా కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈ బయ్యారం గ్రామంలో సీపీఐ, కాంగ్రెస్ నుంచి 20 కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి, నాయకులు దొడ్డా శ్రీనివాస్ రెడ్డి, కోరెం రజిని, కోలేటి భవానీశంకర్, బొలిశెట్టి నర్సింహారావు, ఎస్‌కె.జహంగీర్, వాసుబాబు, వెంకటరెడ్డి, నాసర్‌రెడ్డి, నాసర్‌రెడ్డి, వెన్న కాసిరెడ్డి, యగ్గడి శ్రీరాం, కటకం గణేష్, బూర సురేష్, తిరుపతి పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, నవంబర్ 2: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ మణుగూరు పట్టణంలోని విఠల్‌రావు నగర్ 140వ బూత్ ఇన్‌చార్జి తీగల రాజకొమరయ్య ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం సాగింది. నాయకులు గుడికందుల కుమారస్వామి, బొజ్జం సదానందం, మిద్దేపాక యాదగిరి, జాల నాగరాజు, కందుకూరి సత్తిబాబు, రావుల నాగరాజు, వెంకటేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఓబీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(బీఆర్ఎస్) ఆధ్వర్యంలో సింగరేణి మణుగూరు ఏరియా మల్లేపల్లి ఓపెన్‌కాస్ట్ గనిలో గురువారం ప్రచారం జరిగింది. యూనియన్ అధ్యక్షుడు తురక రామకోటి, నాయకులు మాదేవి అశోక్, తమ్మిశెట్టి లక్ష్మీనారాయణ, తురక శ్రీనివాస్ పాల్గొన్నారు.

సారపాక, నవంబర్ 2: రేగా కాంతారావు గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సారపాకలోని మసీద్ రోడ్, భాస్కర్ నగర్, గాంధీనగర్ కాలనీలతోపాటు మండలంలోని కోయగూడెం, తాళ్లగొమ్మూరు, ఇరవెండి, మోతేపట్టీనగర్ గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం సాగించారు. నియోజకవర్గ అభివృద్ధిని వివరించారు. బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, వల్లూరిపల్లి వంశీకృష్ణ, కొనకంచి శ్రీనివాసరావు, బెజ్జంకి కనకాచారి, తుపాకుల రవికుమార్, తిరుపతి ఏసోబు, బాలి శ్రీహరి, బానోత్ శ్రీను, గుల్‌మహ్మద్, చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, పూర్ణ, సోము లక్ష్మీచైతన్య రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



పినపాక: మ్యానిఫెస్టో కరపత్రం ఇచ్చి ఓటు అభ్యర్థిస్తున్న రేగా కాంతారావు



సారపాక: మసీద్ రోడ్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# నేటి నుంచి నామినేషన్లు



మాట్లాడుతున్న ప్రతీక్‌జైన్, హాజరైన నాయకులు

మణుగూరు టౌన్, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో పినపాక అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ బుధవారం మణుగూరులో పర్యటించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాఘవరెడ్డి, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావుతో కలిసి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమావేశమయ్యారు. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేటప్పుడు పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు.

### స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూల్‌లోని ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ను రిటర్నింగ్ ఆఫీసర్, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు గురువారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ సమీపంలో జరుగుతున్న మట్టి పనులను చూశారు. వాటిని త్వరగా పూర్తిచేయించాలని తహసీల్దార్ రాఘవరెడ్డిని, సంబంధిత అధికారులను ఆదేశించారు.

## సీఎం సభ సక్సెస్.. అందరికీ ధన్యవాదాలు

కల్లూరు, నవంబర్ 2 : కల్లూరులో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేసిన ముఖ్యకార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, మహిళలకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కల్లూరులో బీఆర్ఎస్ నాయకుడు బొప్పన రామారావు నివాసంలో గురువారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని రోజులుగా సీఎం సభ జయప్రదం చేసేందుకు అన్నివిధాలుగా శ్రమించిన కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సీఎం సభను సక్సెస్ చేసేందుకు కృషి చేసిన నాయకులను అభినందించారు. ఈ నెల 9 తాను నామినేషన్ వేస్తున్నట్లు చెప్పారు. ఆ కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.